


షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక




సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 24 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-

## గంటలు గడుస్తున్న కొద్దీ

# టెన్షన్... టెన్షన్





38గంటలుగా కొనసాగుతున్న రెస్క్యూ ఆపరేషన్..!

ఇంకా బయటపడని ఆ ఎనిమిది మంది

ముమ్మరంగా సహాయక చర్యలు... అయినా కనిపించని పురోగతి

ఆ ఎనిమిది ఇంకా సజీవంగానే ఉన్నారా? అంటూ సందేహాలు

ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టేందుకు చేపట్టిందే..

ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్ట్. నాలుగు దశాబ్దాల పాటు కలగానే ఉన్న ఈ ప్రాజెక్టు పనులు..

2007లో మొదలయ్యాయి. ఈ ప్రాజెక్టు నుంచి నీటిని తరలించే ప్రాంతం..

పూర్తిగా నల్లమల అటవీ ప్రాంతం. అందుకే టన్నెల్ ద్వారా నీటిని తరలించేలా ప్రాజెక్ట్‌కు రూపకల్పన చేశారు.

**నల్లగొండ**

ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజల చిరకాల వాంఛ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ప్రాజెక్టు. ఆరు నియోజకవర్గాల్లో 3 లక్షలకు పైగా ఎకరాలకు సాగునీరు.. 516 ఫ్లోరైడ్ పీడిత గ్రామాలకు తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు.. నాలుగు దశాబ్దాల కాలంగా ముందుకు సాగడం లేదు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్ట్ పనులను పూర్తి చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టింది. దీంతో సుమారు ఐదేళ్ల తర్వాత టన్నెల్ పనులు ఇటీవల తిరిగి ప్రారంభమయ్యాయి. అంతలోనే అనుకోని ప్రమాదం జరిగింది.. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ టన్నెల్%ొ%. బయట నుంచి చూస్తేనే చీకటి గుయ్యారం. ఇక 14 కిలోమీటర్ల లోపలకు వెళితే ఎలా ఉంటుందో ఊహించుకోండి. అక్కడ చిక్కుకుపోతే, బయటకు వచ్చే మార్గం కనిపించకపోతే%ొ%అసలు ఊహించుకోవడానికి కూడా సాధ్యం కాదు. కాని కొన్ని గంటల నుంచి ఆశకు శ్వాసకు మధ్య ఎనిమిది మంది ఊగిసలాడుతున్నాయి. వాళ్లను క్షేమంగా బయటకు తెచ్చేందుకు సహాయక బృందాలు తీవ్రంగా - మిగతా3లో

## యాదాద్రిలో స్వర్ణ విమాన గోపురం

# ఆవిష్కరించిన సీఎం రేవంత్



యాదాద్రి మహా కుంభాభిషేకంలో రేవంత్ రెడ్డి దంపతులు

యాదాద్రిలో ఘనంగా మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు

పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం దంపతులు

పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేక పూజలు

**యాదాద్రి**

యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, - మిగతా3లో



## బానిస మనస్తత్వాలు

- బానిస మనస్తత్వంతో దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు
- విదేశీ మద్దతు ఉన్నవాళ్లు మన నమ్మకాలను తప్పుబడుతున్నారు
- కుంభమేళా ఐక్యతా చిహ్నంగా భావితరాలకు స్ఫూర్తినిస్తుంది
- అంతరిక్ష రంగంలో దేశం ఏటా పురోగతి సాధిస్తోంది
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ మరింత ముందుకెళ్లాలని
- మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని.

# కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదు

- కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డే
- పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు
- ఎన్నికల ప్రచారంలో కేంద్ర మంత్రి కిషన్ రెడి
- సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారు
- ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదు



**ఆదిలాబాద్**

పట్టభద్రులు, టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీదే గెలుపు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీని ఎవ్వరూ నమ్మడం లేదని చెప్పారు. ఏ ఎన్నికలు జరిగినా.. కాంగ్రెస్ పార్టీకి వచ్చేది మాత్రం గాడిద గుడ్డేనని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. సోనియా గాంధీ సంతకంతో ఇంటింటి ప్రచారం చేసి ఓట్లు వేయించుకొని ప్రజల్ని ఆ పార్టీ నేతలు మోసం చేశారని ఆరోపించారు. ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీలు అమలు చేయలేదని చెప్పారు. గత రెండు ప్రభుత్వాలు రూ. 9 లక్షల కోట్లు అప్పు చేసి రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారని విమర్శించారు. మన తెలంగాణలో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే.. రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. ఒక సారి గెలిచిన రాష్ట్రంలో మళ్లీ - మిగతా3లో



## చవకగా కేన్సర్ మందులు, దేశవ్యాప్తంగా డేకేర్ సెంటర్లు

- బాగేశ్వర్ థామ్ మెడికల్ అండ్ సైన్స్ రీసెర్ట్ ఇన్‌స్ట్యిరీట్‌కు శంకస్థాపన
- కేన్సర్‌తో పోరాడేందుకు ఈ ఏడాది బడ్జెట్‌లో పలు ప్రకటనలు
- కేన్సర్ మందులు చవకగా దొరికేలా చూసేందుకు, మూడేళ్లలో దేశంలోని అన్ని జిల్లాల్లోనే కేన్సర్ డేకేర్ సెంటర్లు తెరిచేందుకు నిర్ణయం

## ఉప ఎన్నికల్లో

# గెలుపు మాదే..

- తెలంగాణలో బైపోల్స్ ఖాయం
- మాజీ మంత్రి తలసాని శ్రశ్రీనివాస్ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు
- న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకే పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం.
- గత ప్రభుత్వ హయాంలో కొమురవెల్లి మల్లన్న క్షేత్రం వద్ద అన్ని ఏర్పాట్లు చేశాం
- ఎన్నికల సమయంలో ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క గ్యారెంటీని పూర్తి స్థాయిలో అమలు చేయలేదు



**సిద్దిపేట జిల్లా:**

తెలంగాణలో ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపులపై మాజీ మంత్రి తలసాని శ్రశ్రీనివాస్ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకే పార్టీ మారిన ఎమ్మెల్యేల స్థానంలో ఉప ఎన్నికలు రావడం ఖాయం. ఆ ఎన్నికల్లో గెలుపు తమదేనని జోస్యం చెప్పారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఆయన మీడియాతో - మిగతా3లో



## ఆప్ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి

- ఈ పదవికి తొలి మహిళగా రికార్డు
- ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో నిర్ణయం
- పార్టీ క్లిష్ట కాలంలో ఢిల్లీ సీఎంగా ఆమె సేవలందించారు
- ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా ఆప్ తన బాధ్యతలను నెరవేరుస్తుంది
- ప్రజలు ఆప్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారు
- బలమైన ప్రతిపక్షం ఎలా పనిచేస్తుందో తాము చూపిస్తాం

# పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదు

- మైనార్టీ గ్రాడ్యుయేట్స్ , టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదు
- కాంగ్రెస్ సర్కార్ మైనార్టీలను చిన్నచూపు చూస్తుంది
- మైనార్టీ పట్టభద్రులు , టీచర్స్ బిజెపి వైపు చూస్తున్నారు
- బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు అఫ్సర్ పాషా





**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు ఫిబ్రవరి 23**: జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు టీచర్స్ కాంగ్రెస్ కు ఓటు వేసే పరిస్థితి లేదని మైనార్టీలను చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ సర్కార్ కు ఈ ఎన్నికల్లో మైనార్టీ పట్టభద్రులు, టీచర్స్ తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా తెలిపారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అఫ్సర్ పాషా మాట్లాడుతూ పట్టభద్రులు , టీచర్స్ తో పెట్టుకున్న ఏ ప్రభుత్వం మనుగడ సాధించలేదని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టభద్రుల టీచర్స్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని అందుకే ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, నేడు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితిని కొని తెచ్చుకుందన్నారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పట్టభద్రుల టీచర్స్ సమస్యల పట్ల నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడిచినా నేటికీ జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి విద్య వ్యాపారి అని నిరుద్యోగుల సమస్యల కోసం ఏనాడైనా ఆయన మాట్లాడింది , కొట్లాడింది లేదని ఘాటుగా విమర్శించారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని , అందుకే పట్టభద్రులు, టీచర్స్ తమ ఓటుతో ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. పాలన చేత కాకుండా మొద్దు నిద్ర లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేల్కొనే విధంగా చేయాల్సిన బాధ్యత టీచర్స్, పట్టభద్రులు పైనే ఉందన్నారు. ప్రధానంగా రిటైర్మెంట్ అయిన ఉద్యోగి బెనిఫిట్స్ ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గు పడాలి అని అన్నారు. అందుకే కాంగ్రెస్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా నిలబెట్ట లేక పోయిందని ఎద్దేవా చేశారు. కమిషన్ల ప్రభుత్వం రాష్ట్రంలో రాజ్యమేలుతుందని ప్రజా భవన్ వేదికగా ఈ తంతు జరుగుతుందన్నారు. మైనార్టీలు గుడ్డిగా కాంగ్రెస్ కు ఓటు వేసే రోజులు పోయాయి అని అన్నారు. మైనార్టీల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని, మైనార్టీలకు మోడీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు .బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి , మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ బషీరుద్దీన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ తాజ్, సిద్ధిఖీ షాదాబ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా అహ్మద్, కార్యదర్శి సాబీర్, ఉపాధ్యక్షుడు సైద్, ఫయాజ్ చిస్తీ తదితరులు పాల్గొన్నారు.

## ఆప్ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి



**న్యూఢిల్లీ:** అసెంబ్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ విపక్ష నేతగా మాజీ ముఖ్యమంత్రి అతిషి పేరు ఖరారైంది. ఆదివారం మధ్యాహ్నం ఆప్ లెజిస్లేటివ్ పార్టీ సభ్యుల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ తొలి సమావేశంలో లేవనెత్తాల్సిన అంశాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఆప్ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఈ సమవేశానికి హాజరయ్యారు.

సమావేశానంతరం ఆప్ నేత గోపాల్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ, లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా అతిషిని ఏకగ్రీవంగా నిర్ణయించామని, పార్టీ క్లిష్ట కాలంలో ఢిల్లీ సీఎంగా ఆమె సేవలందించారని ప్రశంసించారు. ఆరోగ్యకరమైన ప్రతిపక్షంగా ఆప్ తన బాధ్యతలను నెరవేరుస్తుందని చెప్పారు.

అతిషి మాట్లాడుతూ, ప్రజలు ఆప్‌కు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని, బలమైన ప్రతిపక్షం ఎలా పనిచేస్తుందో తాము చూపిస్తామని తెలిపారు. అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే మహిళలకు ఆర్థిక సాయం అంశాన్ని ఆమోదించి మార్చి 8న నాటికి వారి అకౌంట్లలో రూ.2,500 వేస్తామని మోదీ హామీ ఇచ్చినట్టు గుర్తు చేశారు. ఈ హామీని అమలయ్యేలా చూడం తమ బాధ్యత అని అతిషి చెప్పారు. ఎన్నికలకు ముందే తాము కాగ్ నివేదికను స్పీకర్‌కు పంపామని, దానిని ఆయన ప్రెజెంట్ చేసినట్టు వాళ్లు (బీజేపీ) గందరగోళం సృష్టించారని తెలిపారు. కాగా, ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు ఫిబ్రవరి 24న ప్రారంభం కానున్నాయి. తొలిరోజు ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారం, కొత్త స్పీకర్ ఎన్నిక ఉంటుంది. బీజేపీ నేత విజేంద్ర గుప్తాను స్పీకర్‌గా నామినేట్ చేశారు. ప్రొటెం స్పీకర్‌గా అరవింద్ సింగ్ లవ్లీని ఎల్జీ నియమించారు. 25వ తేదీన గత ఆప్ ప్రభుత్వం అవినీతి, అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతారు.

# బానిస మనస్తత్వాలు...



భోపాల్: కొన్ని శక్తులు దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. భారతదేశ మత, సాంస్కృతిక సంప్రదాయాలను కొన్ని శక్తులు వ్యతిరేకిస్తున్నాయని ధ్వజమెత్తారు. మహా కుంభమేళాను ఉద్దేశిస్తూ ఇటీవల ప్రతిపక్షాలు చేసిన విమర్శలపై మోదీ ఘాటుగా స్పందించారు. వారంతా బానిస మనస్తత్వం కలిగిన వారిగా అభివర్ణించారు ప్రధాని మోదీ. ఈ తరహా వ్యాఖ్యలతో దేశ ఐక్యతను దెబ్బ తీయడమే అవుతుంది కానీ దాని వల్ల కలిసొచ్చే ఏమీ లేదన్నారు. అనేక సార్లు విదేశీ శక్తులు సైతం ఈ వ్యక్తులకు మద్దతు ఇవ్వడం ద్వారా దేశాన్ని బలహీనపరిచేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు.విశ్వాసాలు, నమ్మకాలు, ఆలయాలు, మతం, సంస్కృతితో పాటు మన పండుగలు, సంప్రదాయాలు, ఆచారాలను వీరంతా మంటగలుపుతున్నారు. దాని ఫలితంగా దేశ ఐక్యతను దెబ్బతీయడమే వారు పనిగా పెట్టుకున్నారని మోదీ మండిపడ్డారు.

ప్రధాని మోదీ మధ్యప్రదేశ్ లోని చత్తార్ పుర్లో భాగేశ్వర్ ధామ్ మెడికల్ అండ్ సెంటర్ సైన్స్ రీసెర్చ్? సెంటర్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా హాజరైన ప్రజలను ఉద్దేశించిన మోదీ మాట్లాడారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలనుకునే శక్తులతో చాలా ప్రమాదకరమన్నారు. మన దేశ సాంప్రదాయలు, సంస్కృతిలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసే వారు బానిస మసనస్తత్వంతో ఉంటూ దేశ ఐక్యతను దెబ్బ తీయడానికి యత్నిస్తున్నాయన్నారు.

మహా కుంభ మేళాలో తొక్కిసలాల జరిగిన నాటి నుంచి అటు కేంద్ర ప్రభుత్వంపై ఇటు యూపీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నాయి ప్రతిపక్షాలు. మహా కుంభమేళా అనేది మృత్యు కుంభ్ మేళా అని పశ్చిమబెంగాల్ సీఎం మమత బెనర్జీ వ్యాఖ్యానించగా, అఖిలేస్ యాదవ్, మల్లిఖార్జున ఖర్గే వంటి వారు సైతం తీవ్ర విమర్శలు చేశారు.

**ఇస్రో పనితీరు గర్వకారణం..**

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ 100వ రాకెట్ ప్రయోగం పూర్తి చేయడం గర్వకారణంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. అంతరిక్ష రంగంలో దేశం ఏటా పురోగతి సాధిస్తోందని చెప్పారు. ఈ సందర్భంగా ఇస్రోకు ప్రధాని అభినందనలు తెలియజేశారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా మాట్లాడిన ప్రధాని.. ఇస్రో, ఏఐ రంగాలపై ప్రధానంగా చర్చించారు.

గతంతో పోలిస్తే ఇస్రో బృందంలో మహిళా శాస్త్రవేత్తల సంఖ్య పెరగడం అభినందనీయమని ప్రధాని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో భారత్ మరింత ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు కైలాష్‌ను మోదీ ప్రత్యేకంగా ప్రశంసించారు. గిరిజన భాషలను పరిరక్షించడంలో ఆయన సాయం చేశారంటూ కొనియాడారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి కొలామి భాషలో కైలాష్ పాటను కంపోజ్ చేశారని ప్రధాని మోదీ అన్నారు.

## మంత్రి మేనల్లుడు, పూల వ్యాపారి మధ్య ఘర్షణ



లక్నో: వీధిలో రద్దీ నేపథ్యంలో మంత్రి మేనల్లుడు, పూల వ్యాపారి మధ్య ఘర్షణ జరిగింది. దీంతో ఒకరినొకరు కొట్టుకున్నారు. ఆ తర్వాత పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. అక్కడ రాజీపడ్డారు. అయితే వారు కొట్టుకున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 22న బీజేపీకి చెందిన మంత్రి సోమేంద్ర తోమర్ మేనల్లుడు నిఖిల్ తోమర్, పూల షాపులతో ఇరుకుగా ఉన్న వీధిలో మహీంద్రా స్కార్పియోను డ్రైవ్ చేశాడు. ఎదురుగా ఈ ఆటో రావడంతో వాహనాన్ని నిలిపాడు. కాగా, వాహనం వెళ్లేందుకు దారి లేకపోవడంతో అక్కడున్న ఒక పూల వ్యాపారితో నిఖిల్ వాగ్వాదానికి దిగాడు. మాటా మాటా పెరుగడంతో ఇది ఘర్షణకు దారి తీసింది. దీంతో నిఖిల్ ఆ వ్యాపారిని కొట్టగా అతడు ప్రతిఘటించాడు. ఆ వ్యాపారికి చెందిన మహిళ కూడా నిఖిల్‌పై తిరగబడింది. దీంతో ఒకరిని ఒకరు కొట్టుకున్నారు. ఆ తర్వాత నిఖిల్ తన వాహనంలో అక్కడి నుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఈ సంఘటన తర్వాత ఇరువర్గాల వారు స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు. పరస్పరం ఫిర్యాదు చేసేందుకు ప్రయత్నించారు. అయితే కొందరు వ్యక్తుల ప్రమేయంతో వారు రాజీపడ్డారు. ఈ నేపథ్యంలో ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు. అయితే ఈ ఘర్షణకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఆప్‌లో చేరిన పంజాబీ నటి సోనియా మాన్



**చండీగఢ్:** పంజాబ్ నటి సోనియా మాన్ ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఢిల్లీ మాజీ సీఎం, ఆ పార్టీ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ సమక్షంలో? పార్టీలో చేరారు. సోనియా రాకను ఆప్ పంజాబ్ స్వాగతించింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా.. "కీర్తి కిసాన్ యూనియన్ నాయకుడు ఎస్ బల్దేవ్ సింగ్ కుమార్తె, పంజాబీ నటి సోనియా మాన్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ నాయకత్వంలో ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. ఆమెకు ఆమ్ ఆద్మీ కుటుంబంలోకి స్వాగతం" అంటూ ట్వీట్ చేసింది. మరో వైపు, ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి పాలైన విషయం తెలిసిందే. ఢిల్లీ ఎన్నికల్లో ఓటమి చెందిన ఆమ్ ఆద్మీ పార్టీలో సోనియా జాయిన్ కావడంపై చర్చ నడుస్తోంది. 1986లో ఖలిస్తానీ ఉగ్రవాదుల చేతిలో హత్యకు గురైన రైతు కిసాన్ నాయకుడు బల్దేవ్ సింగ్ కూతురే సోనియా మాన్. ఆమె 1986, సెప్టెంబరు 10న ఉత్తర ప్రదేశ్‌లోని హల్ద్వానీలో జన్మించింది. సోనియా అమృత్‌సర్ పట్టణంలో పెరిగింది. హోలీ హార్ట్ ప్రెసిడెన్సీ స్కూల్ నుండి స్కూల్ విద్యను, అమృత్‌సర్‌లోని బీబీకె డీఏవీ కాలేజ్ ఫర్ ఉమెన్ లో తన కళాశాల విద్యను పూర్తి చేసింది. పంజాబీతో పాటు ఇతర భాషాల్లో కూడా నటించి సోనియా మాన్ యాక్టర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకుంది. మలయాళం, హిందీ, తెలుగు, మరాఠీతో సహా వివిధ భాషలలో బహుళ చిత్రాలలో నటించింది. సోనియా మాన్ తొలి చిత్రం 'హైడ్ ఎన్' సీక్'. 2014లో హిందీలో తొలిసారిగా కహిన్ హై మేరా ప్యార్‌లో కూడా యాక్ట్ చేసింది. 2020లో వచ్చిన హ్యాపీ హార్డీ, హీర్ చిత్రాల్లోనూ నటించి ప్రశంసలు అందుకుంది. సినిమాలతో పాటు 2018లో మరణించిన ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలాతో సహా ప్రసిద్ధ సింగర్లతో కలిసి పని చేసిన ఆమె.. నటిగా రాణిస్తూనే రాజకీయాల్లోకి ప్రవేశించారు. పంజాబ్‌లోని అధికార ఆమ్ ఆద్మీ పార్టీలో చేరారు. కాగా, 2022లో జరిగిన పంజాబ్ ఎన్నికల్లో ఆప్ ఘన విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. సీఎం భగంత్ మాన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటైంది. మరో రెండేళ్లలో పంజాబ్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న క్రమంలో కేజ్రీవాల్ పంజాబ్‌పై దృష్టి పెట్టారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో 2027లో జరగనున్న పంజాబ్‌లోనైనా అధికారాన్ని నిలబెట్టుకోవాలనే ప్రయత్నాల్లో కేజ్రీవాల్ ఉన్నారు.

## నెరవేరిన ఆస్ట్రేలియా వ్యక్తి చివరి కోరిక.. భారత్‌లో మృతదేహం ఖననం



**పాట్నా:** ఆస్ట్రేలియాకు చెందిన వ్యక్తి చివరి కోరిక నెరవేరింది. భారతదేశం పట్ల ఎంతో ప్రేమ ఉన్న అతడు తన వీలునామాలో అంతిమ కోరికను పేర్కొన్నాడు. తన మృతదేహాన్ని భారత్‌లో ఖననం చేయాలని అభ్యర్థించాడు. 12వ సారి భారత్‌ను సందర్శించిన ఆయన అనారోగ్యంతో మరణించాడు. ఈ నేపథ్యంలో ఆ వ్యక్తి చివరి కోరికను అతడి భార్య నెరవేర్చింది. ఆస్ట్రేలియాలోని సిడ్నీలో నివసించే డోనాల్డ్ సామ్స్‌కు భారత దేశమంటే ఎంతో గౌరవం, ప్రేమ. ఆస్ట్రేలియన్ హైకమాండ్ అధికారిగా ఆయన రిటైర్డ్ అయ్యారు. సామ్స్ తండ్రి బ్రిటీష్ పాలనలో అస్సాంలో పనిచేశారు. కాగా, డోనాల్డ్ సామ్స్ భారత్‌కు వచ్చినప్పుడల్లా తన తండ్రికి నివాళిగా అస్సాంను సందర్శించేవారు. కోల్‌కతా నుంచి పాట్నాకు గంగా నదిలో బోటులో ప్రయాణించే వారు. భారత్‌తో అనుబంధం పెంచుకున్న ఆయన తన వీలునామాలో ప్రత్యేకంగా అభ్యర్థించారు. తన మృతదేహాన్ని భారత్‌లోని స్మశానవాటికలో ఖననం చేయాలని చివరి కోరికగా పేర్కొన్నారు. మరోవైపు 91 ఏళ్ల డోనాల్డ్ సామ్స్ తన భార్య ఆలిస్ సామ్స్‌తో సహా 42 మంది బృందంతో కలిసి ఇటీవల 12వ సారి భారత్‌కు వచ్చారు. యథావిధిగా అస్సాంను ఆయన సందర్శించారు. ఎప్పటి మాదిరిగానే కోల్‌కతా నుంచి పాట్నాకు గంగా నది ద్వారా క్రూయిజ్‌లో ప్రయాణించారు. అయితే ఫిబ్రవరి 21న బోటులో ఉండగా ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో ముంగేర్‌లోని కేంద్ర ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. కాగా, డోనాల్డ్ సామ్స్ మరణం గురించి భారత యంత్రాంగం, ఆస్ట్రేలియా రాయబార కార్యాలయానికి ముంగేర్ జిల్లా అధికారులు సమాచారం ఇచ్చారు. తన భర్త వీలునామాలో పేర్కొన్న ఆయన చివరి కోరికను నెరవేర్చేందుకు సహకరించాలని భార్య ఆలిస్ సామ్స్ ఆస్ట్రేలియా ఎంబసీని అభ్యర్థించింది. అనుమతి పొందడంతో ముంగేర్ జిల్లా యంత్రాంగం ఆ మేరకు ఏర్పాట్లు చేసింది. దీంతో శనివారం చురంబాలోని క్రైస్తవ స్మశానవాటికలో డోనాల్డ్ సామ్స్ మృతదేహాన్ని క్రైస్తవ ఆచారాలతో ఖననం చేశారు. జిల్లా కలెక్టర్ అవ్నిష్ కుమార్ సింగ్ ఈ విషయాన్ని ధృవీకరించారు.

# కాంగ్రెస్‌తో విభేదాలపై శశిథరూర్ ఆసక్తికర వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్‌లో మరోసారి విభేదాలు తలెత్తాయా? పార్టీ సీనియర్ నేత, తిరువనంతపురం ఎంపీ శశిథరూర్‌కు, అధిష్టానానికి మధ్య విభేధాలు నడుస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. దీనిపై శశిథరూర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ఆసక్తికరమైన పోస్ట్ పెట్టారు.18వ శతాబ్దం నాటి ఆంగ్ల కవి థామస్ గ్రే కవితలోని పదాలను ఆయన షేర్ చేశారు. "అజ్ఞానం ఆనందంగా ఉన్న చోట తెలివిగా ఉండటం మూర?త్వం" అనే అర్థం వచ్చేలా ఈ కవిత సాగింది.

కాంగ్రెస్, థరూర్ మధ్య విభేదాలు ఏమిటి?

శశిథరూర్ ఇటీవల ఒక ఆర్టికల్‌లో కేరళ ప్రభుత్వ విధానాలను ప్రశంసించారు. ప్రధానమంత్రి అమెరికా పర్యటనపై సైతం ప్రశంసలు కురిపించారు. వీటిపై కాంగ్రెస్ పార్టీ గుర్రుమంటోందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై థరూర్ ఒక మీడియా సంస్థతో మాట్లాడుతూ, తాను 16 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నానని, ప్రభుత్వంలో తమ పార్టీ ప్రభుత్వం ఉన్నా, ఇతర పార్టీ ప్రభుత్వం ఉన్నా మంచి పనులు చేస్తే ప్రశంసించడం, తప్పు చేస్తే నిలదీయడం తన నైజమని చెప్పారు. కేరళలోని ప్రస్తుత లెఫ్ట్ హయాంలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు వృద్ధి గురించి ఒక ఆర్టికల్‌లో చెప్పానే కానీ ప్రభుత్వం గురించి కాదని వివరించారు. ప్రభుత్వం చేయాల్సిందే చాలానే ఉందని అన్నారు. గ్లోబల్ స్టార్టప్ ఎకోసిస్టమ్ రిపోర్ట్ 2024 ఆధారంగా వాస్తవ నిజాలు, లెక్కలను తన ఆర్టికల్‌లో ప్రస్తావించానని తెలిపారు. ఆర్టికల్ మొత్తం చదవి మాట్లాడాలే కానీ ఏదో ఒక లైను ఆధారంగా చేసుకుని కామెంట్ చేయడం సరికాదని ఆయన అన్నారు. అందులో పార్టీ రాజకీయాల గురించి ఎక్కడా ప్రస్తావించలేదని, ఆర్థిక దివాళా నుంచి రాష్ట్రం

## పట్టభద్రుల బహిరంగ

# సభను విజయవంతం చేయండి -వొడితల ప్రణవ్






- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కో-ఆర్డినేటర్ లతో ప్రత్యేక సమావేశం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ వచ్చేలా కృషి చేయండి

సిఎం రేవంత్ రెడ్డి సభకు పట్టభద్రులు తరలి రండి

**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 23:** ఈనెల 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరు ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు. రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెయిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే,బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు. నిరుద్యోగులు తో పాటు 317 జీవో లో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్సఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు. ప్రభుత్వ,ప్రయివేటు రంగాల్లో ఉద్యోగ కల్పన కు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధి గా ఉందని,ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్బై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని తెలిపారు. సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు.

## ట్రాన్స్ ఫార్మర్ చోరీకి గురైందని ఏఈకి ఫిర్యాదు



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 23:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు కాటమయ్య బస్తీ లోని రామ సముద్రం ఫీడర్ పై ఉన్న ట్రాన్స్ ఫార్మర్ శనివారం రాత్రి చోరీ కి గురైందని సమీప రైతు ట్రాన్స్ కో ఏఈ కి అలాగే ఎస్సై రజనీకర్ కు ఆదివారం ఫిర్యాదు చేశారు. దీంతో వరి పంట చేతికి అందకుండా నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని రైతు సంఘం నాయకులు వడ్డేమాన్ బాలరాజు గణగాని మల్లేశం మొరిగాడి అశోక్ మొరిగాడి అంజయ్య మొరిగాడి రాణి అధికారులను డిమాండ్ చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్



**షణ్ముఖ వెలుగు అడ్డ గూడూరు మండల ప్రతినిధి ఫిబ్రవరి 23:** అడ్డ గూడూరు మండల పరిధిలోని లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి నర్సయ్య కుమార్తె శ్రావణి -వెంకటేష్ ల వివాహం ఆదివారం అడ్డ గూడూరు లోని ఎంఆర్ గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలకు ముఖ్య అతిథులుగా పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారగోని అంజయ్య గౌడ్, పనుమటి అంజయ్య, కప్పల రాజేష్ గౌడ్, కేసారపు అంజయ్య, డీలర్ వెంకన్న, అల్వాల శంకర్, కంబాల వీరయ్య, కేసారపు రవి, పనుమటి బిక్షం, పనుమటి చంటి తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ లెవెల్ స్పోర్ట్ లో ఓవరాల్

# ఛాంపియన్ షిప్ సాధించిన శ్రీ చైతన్య విద్యార్థులు





**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23:** శ్రీ చైతన్య నల్లగండ్ల విద్యార్థులు చదువులో నే కాదు అన్ని రంగాల్లోనూ మందుంటారని మరోసారి నిరూపించారాని శ్రీచైతన్య నల్లగండ్ల బ్రాంచ్ ప్రిన్సిపాల్ యూ వాణి అన్నారు.

పాఠశాల యాజమాన్యం స్వర్గీయ బి.యస్.రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా జోన్ లెవెల్ స్పోర్ట్స్ కాంపిటీషన్ ను నిర్వహించారు. ఈ కాంపిటీషన్ లో నల్లగండ్ల విద్యార్థులు బ్యాట్ మెంటన్, త్రో బాల్, షార్ట్ పుట్, రన్నింగ్, బాల్ డ్రేగింగ్, బాల్ బ్యాలెన్సింగ్ మొదలెట్కన 14 క్రీడల్లో ఘనవిజయం సాధించి ఓవరాల్ చాంపియన్ షిప్ ను కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం. శివరామకృష్ణ, ఆర్ ఐ. అనిత, జోనల్ స్పోర్ట్స్ రిసోర్స్ పర్సన్ రాజశేఖర్, స్పోర్ట్స్ ఇంచార్జి మధు. ప్రిన్సిపల్ యు. వాణి, ప్రైమరీ ఇన్చార్జి అమల, స్పోర్ట్స్ టీచర్స్ సుబుద్ధి, సంతోష్ లు పాల్గొన్నారు. మెరుగైన ఆట తీరును ప్రదర్శించిన విద్యార్థులు పలువురు చూపరుల ప్రశంసలు అందుకున్నారు. విజేతలు ఏజిఎం శివరామకృష్ణ చేతుల మదుగా మెడల్స్, సర్టిఫికెట్స్, చాంపియన్ ట్రోఫిని అందుకున్నారు. పాఠశాల ప్రిన్సిపల్ యు. వాణి తమ విద్యార్థులు ఇంతటి ఘన విజయం సాధించినందుకు గర్వంగా ఉందని, ఈ విజయానికి కారణమైన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సంపాదించాలని ఆకాంక్షించారు. శ్రీ చైతన్య యాజమాన్యం విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## ఈ నెల 25 న వెలిగొండ లో సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశం

....సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి ఫిబ్రవరి 23 :** ఈనెల 25 న వెలిగొండ లో తలపెట్టిన సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేసేందుకు జిల్లాలోని పార్టీ శ్రేణులు తరలిరావాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎంఎ ఇక్బాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కేంద్ర కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చెరుపల్లి సీతారాములు హాజరవుతున్నట్లు ఆదివారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.


## మిల్క్ సెంటర్ ను ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 23:** ఉప్పల్ నియోజకవర్గం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ రామ నగర్ కాలని కామన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన కంట్రీ డిలైట్ మిల్క్ సెంటర్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు .ఈ సందర్భంగా నిర్వాహకులకు శు భాకాంక్షలు తెలిపారు వ్యాపార రంగంలో రాణించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ ఎస్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి హెచ్ బీ కాలని డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ రజినీకాంత్ రెడ్డి ప్రవీణ్ ముదిరాజ్ , శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి తెప్పోత్సవం

సామూహిక కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 23** మల్లాపూర్ మండలంలోని మొగిలిపేట గ్రామంలో జరుగుతున్న శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం రోజున స్థానిక పెద్ద చెరువులో ఘనంగా వేంకటేశ్వర స్వామి తెప్పోత్సవ కార్యక్రమాన్ని విడిసి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారు స్థానిక గంగ పుత్రుల చే నిర్మించిన తెప్ప వాహనం పై చెరువులో విహరించారు. విశేష తిరువాభరణలు, పరిమళ భరిత పూలమాలలతో అలంకార భూషితులైన ఉత్సవ మూర్తులను దర్శించుకున్న భక్తులు కర్పూర హారతులు సమర్పించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు, భక్తి సంకీర్తనల మధ్య తెప్పోత్సవం ఘనంగా సాగింది. ఉదయం వేళ హోమ కార్యక్రమాలతో పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు వేద పండితుల చేత నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి డెలిగేట్ సభ్యులు కల్వకుంట్ల



సుజిత్ రావు - చంద్రిక దంపతులు, మాజీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మన్ కల్వకుంట్ల రాజేశ్వర్ రావు సతీమణి సరళ దేవి, వారి కుటుంబ సభ్యులు, మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్దన్, విడిసి , దేవాదాయ శాఖ సభ్యులు, నాయకులు, మహిళలు, గంగ పుత్ర సంఘం సభ్యులు, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నమయ్య నృసింహ సంకీర్తనార్చన చేసిన పద్మశ్రీ డా. శోభరాజు




**షణ్ముఖ వెలుగు శేరిలింగంపల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23:** యాదగిరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి బంగారు విమానం గోపుర మహా కుంభాభిషేక సంప్రోక్షణ మహోత్సవం సందర్భంగా పద్మశ్రీ డా. శోభరాజు వారి శిష్యులతో కలిసి అన్నమయ్య విరచిత నరసింహ స్వామి వారి సంకీర్తనలు నమామ్యహం మానవ సింహం, ఫాలనేత్రానల, అంబుజాక్ష నమో, రావమ్మా మహాలక్ష్మీ, విష్ణుడొక్కడే విశ్వాత్మ కుడు మొదలగు బహుళ ప్రాచుర్యం పొందిన అన్నమాచార్య కీర్తనలను సుమధురంగా ఆలపించారు.గాత్ర సహకారం అన్నమాచార్య భావనా వాహిని విద్యార్థులు శ్రీ సాందీప్, చైత్ర, సాయి రన్విత, సహస్ర, అభిరామ్ కీబోర్డ్ రాజేశ్వరరావు (రాజు), తబలా బి. వి. రమణ మూర్తి, డ్రమ్స్ అరుణ్ వాద్య సహకారం అందించారు. ఈ సంకీర్తనలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. కార్యక్రమానంతరం శోభరాజు ను ఆలయ ప్రముఖులు సగౌరవంగా సత్కరించారు.

## డాక్టర్ నాగేష్ అకాల మరణం బాధాకరం

భారాస రాష్ట్ర నాయకులు గౌల్లూరి అంజయ్య



**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి ఫిబ్రవరి 23:** నాగోల్ ఎస్ ఎల్ ఎం ఎస్ హాస్పటల్ ఎండి మరియు నాగార్జునసాగర్ బిసి రెసిడెన్షియల్ స్కూల్ మేట్ అయిన డాక్టర్ నాగేష్ అకాల మరణం చెందినందున నాగోల్ మన్సూరాబాద్ లోని స్వగృహంలో తెలంగాణ గురుకులాల మాజీ సెక్రటరీ మల్లయ్య బట్టు బారాస రాష్ట్ర నాయకులు మాజీ జిహెచ్ఎంసి కార్పొరేటర్ గౌల్లూరి అంజయ్య తో కలిసి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు,

## పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్



**షణ్ముఖ వెలుగు మెట్ పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 23:** పట్టభద్రుల ఎమ్మెల్సీ గా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ వి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీ తో గెలిపించాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం మెట్ పల్లి లోని ఆయన నివాస పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, అలాగే ఈ రాష్ట్రంలో 14 సంవత్సరాలుగా గ్రూప్ 1 పరీక్షల నిర్వహణకు నోచుకోకుండా ఆగిపోయిన ప్రక్రియను సైతం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పూర్తి చేసి గ్రూప్ వన్ రిక్రూట్ మెంట్ జరుపుతుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యుత్తమమైన సివిల్ సర్వీస్ పరీక్షలలో క్వాలిఫై అయిన ఇరవై ఒక్క మంది విద్యార్థుల కు సీఎం రేవంత్ రెడ్డి లక్ష రూపాయల పెట్టుబడి తో పాటు ఢిల్లీలో వారికి తగిన వసతి సౌకర్యాలు కల్పించి ఆర్థికంగా ఆదుకుంటున్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 3900 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, ఫిబ్రవరి 27 న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వి. నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ న్యాయవాదులు సురభి అశోక్ ఎల్మల రాం బాబు, పార్టీ సీనియర్ నాయకులు ఎర్రోళ్ల హనుమాండ్లు యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్ యాదవ్ ఎండి రైసోద్దీన్ కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ ఖాజా అజీమ్, బర్ల వంశీ, దోనోజ్ వెంకటేష్, చిదుగు కృష్ణ, ఎల్లేష్, తాండ్ర నరసయ్య మారంపల్లి శంకర్, పాపేష్ , ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు విజయ పాటిల్, పొట్ట గోపి తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎంపి వైద్యున్ని పరామర్శించిన ప్రభుత్వ విప్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 23:** హృదయ సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్న మరిపెడ మున్సిపాలిటీ కి చెందిన ఆర్ఎంపి వైద్యులు గంధసిరి లింగమూర్తి ని ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ ఆదివారం పరామర్శించారు .భయపడకుండా మనో ధైర్యంతో ఉండాలని తగు జాగ్రత్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కొండం దశరథం, పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దిన్,ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,అలువాల ఉపేందర్, గంధసిరి బిక్షపతి, దేవర శెట్టి లక్ష్మీనారాయణ,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు భాషిపంగు రవికాంత్,గంధసిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్ జానీ మృత దేహానికి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్



**షణ్ముఖ వెలుగు డోర్నకల్ ప్రతినిధి ఫిబ్రవరి 23:** కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా మైనార్టీ కమిటీ కార్యదర్శి ఎండీ అఫ్సర్ తండ్రి నవాబ్ జానీ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృత దేహానికి ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్ నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని అన్నారు, అనంతరం అఫ్సర్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు వంటి కొమ్ము యుగంధర్ రెడ్డి, ఎల్లంపేట మాజీ సర్పంచ్ కొండం దశరథం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ తాజుద్దిన్, మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, షేక్ అఫ్జల్, ముదిరెడ్డి లక్ష్మారెడ్డి,బోర గంగయ్య,భాషిపంగు రవికాంత్ ఎండీ సాజీద్, అలవాల ఉపేందర్, దేవర శెట్టి లక్ష్మీనారాయణ,గంధసిరి బిక్షపతి, గంధసిరి లక్ష్మయ్య, షేక్ పాషా జేసీబీ ,లెజెండ్ పర్శరాములు, శ్రీను నాయక్ ,షేక్ యాకుబ్ జానీ, ఏడిఎంఎస్ రహీమోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి అనాధ శరణాలయం లో జన్మదిన వేడుకలను జరుపుకున్న పొనగంటి మధు




**షణ్ముఖ వెలుగు జమ్మికుంట ప్రతినిధి ఫిబ్రవరి 23:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని మోత్కుల గూడెం గ్రామానికి చెందిన శ్రీ హనుమాన్ బ్రిక్స్ ప్రోప్రైటర్ పొనగంటి మధు జన్మదినం పురస్కరించుకొని జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లోని స్పందన అనాధ శరణాలయంలో వారి సహోదరుడు పొనగంటి రాకేష్ మిత్ర బృందం పంతాటి అరవింద్ ఆధ్వర్యంలో స్పందన అనాధ శరణాలయం విద్యార్థులకు బుక్స్ పెన్నులు పంపిణీ తోపాటు 50 కేజీల బియ్యం అందించారు జరిగినది. ఈ కార్యక్రమంలో సంతోష్ తోట అఖిల్ ఆకుల సాయి ఆకుల ప్రవీణ్ ఆకుల సాయి కుమార్ ఆకుల వంశీ మున్నా శ్రీ రామ్ శ్రీధర్ సుమంత్ గిరిధర్ ముక్షిత్ అరవింద్ శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జమ్మికుంట పట్టణంలోని విశ్వేశ్వర ఆలయం శివాలయం బొమ్మల గుడిలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## సిఐడి ఎస్పీగా నియమితులైన గర్జనపల్లి కి చెందిన భూక్యా రామ్ రెడ్డి

ఎస్సై నుండి ఎస్పి స్థాయికి



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 23:** ఉమ్మడి ఎల్లారెడ్డి పేట మండలం లోని గిరిజన గ్రామం గర్జనపల్లి కి చెందిన భూక్యా రాంరెడ్డి ప్రభుత్వం సిఐడి ఎస్పి గా నియమితులయ్యారు .ఎస్సై గా ఉద్యోగం సాధించిన భూక్యా రాంరెడ్డి అంచెలంచెలుగా ప్రమోషన్ లు అందుకుని 2020 ఐపిఎస్ క్యాడర్ కు చెందిన రాంరెడ్డి ని సిఐడి ఎస్పీ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేశారు .మారుమూల గిరిజన గ్రామానికి చెందిన భూక్యా రాంరెడ్డి సిఐడి ఎస్పి గా నియమితులు కావడం పట్ల స్వగ్రామానికి చెందిన బంధువులు,గిరిజన సంఘాల నాయకులు,చిన్ననాటి మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ రాంరెడ్డి ని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## బాసి రెడ్డి పెంటారెడ్డి కుటుంబానికి మండల రెడ్డి సంఘం ద్వారా పది వేల ఆర్థిక సహాయం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి ఫిబ్రవరి 23:** ఎల్లారెడ్డి పేట మండల పదిర గ్రామానికి చెందిన బాసి రెడ్డి పెంటారెడ్డి గత మూడు రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మండల రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండాడి వెంకటరెడ్డి పరామర్శించి మండల రెడ్డి సంగం ద్వారా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పద్మా రెడ్డి, మద్దుల లక్ష్మారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బాల్ రెడ్డి, నవీన్ రెడ్డి, కొండే చందర్, రామ్ రెడ్డి , సత్తి రెడ్డి, హెచ్ రామ్ రెడ్డి, టి రామ్ రెడ్డి. ,తిరుపతి రెడ్డి, పొన్నాల బాల్ రెడ్డి,కుంబాల మల్లారెడ్డి, సత్యం రెడ్డి,రామచంద్రారెడ్డి, కుంబాల వెంకట్ రెడ్డి, చంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతిథంగా నిలిచిన చల్లూరు మసీద్






**షణ్ముఖ వెలుగు వీణ వంక రూరల్ ప్రతినిధి ఫిబ్రవరి 23 :** జాతి మతం లేకుండా సర్వ మత సమ్మేళనం అనేది మన జాతికి ఎంతో ఉపయోగకరం. సర్వమత సమ్మేళనం అనగా ఎక్కడో కాదు మన వీని వంక మండలం చల్లూరు గ్రామంలో ఒక మసీదు ఓపెనింగ్ లో హిందూ పూజారి ని పిలవడం విశేషం. కుల మత భేదం లేకుండా ఒక హిందూ పూజారిని మసీదు ప్రారంభించడానికి పిలవడం మండలానికి ఎంతో సంతోషకరమైన విషయం ఈ భాగంలో మసీదు కమిటీ ప్రెసిడెంట్ కమ్రుద్దీన్ ,మరియు ఆయుబ్ షరీఫ్, మొహసిన్ రఫీ, మథిన్నిస్సార్ వీణ వంక మండలం యువజన ఉపాధ్యక్షుడు మైనార్టీ కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ సోహెల్ వీరి ఆధ్వర్యంలో మసీదు ప్రారంభించారు .ఇట్టి కార్యక్రమంలో పూజారి రాజు మాట్లాడుతూ ఈ యొక్క ముస్లిం సోదరులు కరీంనగర్ శాస్త్రి రోడ్డు లో చేసే కార్యక్రమాల్లో నాతో పాటు పాల్గొంటూ శనివారం అంగడి రోజు అన్నదానాన్ని కూడా ఈ ముస్లిం సోదరులు నాతో కలిసి ఇటువంటి కార్యక్రమంలో పాల్గొంటామని తెలిపారు ఈ డిజిటల్ యుగంలో ఎన్నో మార్పులు చేర్పులు ఏదో విధంగా జరగని విషయాలు కల్పితాలు ఈ డిజిటల్ యుగంలో చేసి మనలో మనస్పర్థలు చేపడతారు కానీ ఈ ముస్లిం సోదరులు నాకు మొదటి నుంచి పరిచయస్తులు వీరి ప్రతీ కార్యక్రమంలో నేను పాల్గొంటాను వీరు కూడా మేం చేసే కార్యక్రమంలో పాల్గొంటారు అని రాజు తెలిపారు కరీంనగర్ బిజెపి నగర కార్యదర్శి హరి కుమార్ గౌడ్, మరియు చల్లూరు పూజారి రాజు తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ఎమ్మెల్సీ లుగా గెలిపించండి

బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి.ఫిబ్రవరి 23:** ఎల్లారెడ్డి పేట లోని భారతీయ జనతా పార్టీ పట్టభద్రుల టీచర్ ఎమ్మెల్సీ మండల ప్రబారిల ప్రత్యేక సమావేశాన్ని స్థానిక సాయి మణి కంఠ ఫంక్షన్ హాలులో నిర్వహించారు . మండల బిజెపి అధ్యక్షుడు పొన్నాల తిరుపతి రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి మాట్లాడుతూ పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ లుగా బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల ఇంచార్జి లు ఎన్ వి సుభాష్, బాస సత్యనారాయణ లు కూడా పాల్గొని విద్యార్థుల, నిరుద్యోగుల ,ఉద్యోగస్తుల సమస్యలపై నిరంతరం పోరాడే వ్యక్తులు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు అని పట్టభద్రులు కు పట్టం, ఉపాధ్యాయులకు ఊతం బిజెపి ఎమ్మెల్సీ లతోనే సాధ్యమని అన్నారు. ఉద్యోగ భద్రత నిరుద్యోగ నిర్మూలనకు మొదటి ప్రాధాన్యత కొరకు భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పోరాడుతారని తెలిపారు



.భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు పట్టభద్రుల అభ్యర్థి అంజి రెడ్డికి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమురయ్య లకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శరత్ రెడ్డి, కంచర్ల పరుశురాములు, ప్రదీప్ రెడ్డి, కోనేటి సాయిలు, నంది నరేష్ ,సంజీవరెడ్డి కిరణ్, ప్రకాష్ ,కృష్ణ హరి



,స్వామి, రాజు , బాపు రెడ్డి ,యాదగిరి, శ్రీశైలం ,లక్ష్మణ్ ,మధు ,గడ్డం రవి, చల్ల సత్యం రెడ్డి , రామచంద్రం,మహేష్, యాదగిరి, దాసరి గణేశ్, మేడి శెట్టి బాలయ్య, రవి, రాజిరెడ్డి తదితరులతో పాటు జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీ తో కాంగ్రెస్ అభ్యర్థి వి నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి ఫిబ్రవరి 23:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడిపల్లి మండల కేంద్రం పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల కో ఆర్డినేటర్ టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తో కలసి పాల్గొన్నారు .ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని బారీ మెజారిటీ తో గెలిపించాలని పట్టభద్రులు ను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రులు మీ అమూల్యమైన ఓటు మొదటి ప్రాధాన్యత గా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి బారీ మెజారిటీతో గెలిపించాలని నరేందర్ రెడ్డి అల్ఫోర్స్ విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు ఎంతో సేవ చేస్తున్నారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో డిఎస్సీ జరిగిందని మళ్ళీ గత పదేళ్లుగా డిఎస్సీ వేయలేదని మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక డిఎస్సీ వేశామని పదేళ్ల లో 55 వేల ఉద్యోగాలు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ వచ్చాక పది నెలల్లో 55 వేల ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు. వేములవాడ నియోజకవర్గంలో పడావుపడ్డ ప్రాజెక్టులను నేడు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని ఈ ఎన్నిక 42 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న ఎన్నిక అని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు ఇవ్వడం జరుగుతుందని ప్రజా ప్రభుత్వంలో ఐటీఐ లను ఏ టి సి లుగా మార్చడం జరిగిందని తెలిపారు .రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ, స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు

కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థలో చాలా మార్పులు తీసుకువచ్చారని గత పదేళ్లలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ఏడాది పాలనలో జరిగిందని తెలిపారు .నిరుద్యోగులకు ఉద్యోగ కల్పన చేయడం జరిగిందని గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని తెలిపారు .కలికోట సూరమ్మ చెరువు రిజర్వాయర్ నిర్మాణం కోసం గత ప్రభుత్వ హయాంలో ప్రతి నెల 22 నాడు అనేక ఆందోళనలు చేపట్టడం జరిగిందని ఆనాడు పిసిసి అధ్యక్షుడు హోదాలో రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, జీవన్ రెడ్డి లాంటి నాయకులు కలికోట సూరమ్మ చెరువు వద్దకు వచ్చి పరిశీలించారని 37 సార్లు మనం చేసిన నిరసనలు చేసినా అప్పటి ప్రభుత్వంలో ఎలాంటి చలనం రాలేదని మొన్న



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ లో సుమారు 729 కోట్ల పనులకు శంకుస్థాపన చేశారని తెలిపారు మన ప్రాంత ప్రజల చిరకాల కోరిక చందుర్తి మోత్కురావు పేట రోడ్డు నిర్మాణానికి అనుమతులు తీసుకురావడం జరిగిందని సమావేశంలో తెలిపారు .మనం రోడ్డు ఎక్కి నినాదం చేసిన వాటిలో 95 శాతం పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పది సంవత్సరాలుగా కాని పనులను మనం చేస్తున్నామని పోరుమల్ల,భీమారం లలో నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయడం జరిగిందని జగిత్యాల జిల్లాలో నాలుగు నూతన సబ్ స్టేషన్ లు వస్తే అవి వేములవాడ నియోజకవర్గ పరిధిలోనే రావడం జరిగిందని తెలిపారు .మీ అందరి ప్రోత్సాహం వల్లే మనకు అన్ని పనులు అవుతున్నాయని త్వరలోనే కాచారం గ్రామంలో 220 సబ్ స్టేషన్ ఏర్పాటు చేయబోతున్నామని అని అన్నారు .

మేడిపల్లి మండలంలో గత పాలకులు జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తారని చూశామని కానీ వారు ఏ మాత్రం పట్టించుకోలేదని మేడిపల్లి మండల కేంద్రంలో నూతనంగా జూనియర్ కాలేజ్ మంజూరు చేయడం జరిగిందని తెలియజేశారు .గతంలో ఒకే మండలంలో రెండు జూనియర్ కాలేజ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట చేస్తున్నామని మన ప్రాంతంలో ఇప్పటి వరకు ఎల్వోసి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల ద్వారా సుమారు 11 కోట్లకు పై చిలుకు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని తెలిపారు .మన ప్రాంతంలో గడప గడపకు సిసి రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉచిత బస్సు, ఉచిత కరెంట్, రైతు భరోసా, రైతు రుణ మాఫీ 500 గ్యాస్ సిలిండర్ ను చేశామని చెప్పారు. పట్టభద్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు నరేందర్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.